ఉజ్వల భవిష్యత్‌కు 'ఇంటర్' కీలకం

- లక్ష్యందిశగా విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, ఫిబ్రవరి 20: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఇంటర్ కీలకమని, ఈ క్రమంలో వారు లక్ష్యం దిశగా ఉన్నత విద్య నభ్యసించాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు వార్షిక ఫలితాల్లో ప్రతిభ చూపి, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. రాష్ట్రానికే ఆదర్శంగా కేజీ టూ పీజీ విద్యా సముదాయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో గంభీరావుపేటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం వసతులు కల్పించిందని తెలిపారు. విద్యను మించిన ఆస్తి మరొకటిలేదని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఆయా క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌నాయక్, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, సిరిసిల్ల కళాశాల ప్రిన్సిపాల్ విజయఆనంద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, అం బేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరిగి భాను, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

స్వయంఉపాధి పొందాలి

సహకార బ్యాంకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన గణేశ్‌కు రూ.9.24లక్షల రుణంతో సహకార బ్యాంకు మంజూరు చేసిన స్విఫ్ట్ కారును కొండూరి అందించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, లింగన్నగారి దయాకర్‌రావు, రాజేందర్, గంధ్యాడపు రాజు, ఎగదండి స్వామి, జంగంపల్లి శేఖర్ గౌడ్, వహీద్, చెవుల మల్లేశం, ఉన్నారు.

విద్యుత్ అనుమతి ఇవ్వద్దు

బోయినపల్లి, ఫిబ్రవరి 20: బూర్గుపల్లిలో గ్రానైట్ కంపెనీకి కోరెం సబ్‌స్టేషన్ నుంచి ఎక్స్‌ప్రెస్ విద్యుత్ సర్వీస్‌ను నిలిపివేయాలని కోరెం ఎంపీటీసీ డబ్బు మమత మంగళవారం మండల ప్రత్యేకాధికారి పుష్పలతకు వినతిపత్రం సమర్పించారు. బూర్గుపల్లి గ్రానైట్ కంపెనీ ఇంతకు ముందే పని చేస్తుండగా మళ్లీ దానికి కోరెం సబ్‌స్టేషన్ నుంచి ఎక్స్‌ప్రెస్ విద్యుత్ సర్వీస్‌ను ఇవ్వాలని వారు కోరుతున్నారని తెలిపారు. అలా చేస్తే రైతులతోపాటు హరితహారం మొక్కలకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.

వీర్నపల్లి: శాంతినగర్‌లో వేడుకలకు ముస్తాబైన గద్దెలు, ఆలయం

ముస్తాబాద్: వేడుకలకు ముస్తాబైన సమ్మక్క-సారలమ్మ గద్దెలు

నేటి నుంచే వనజాతర

- వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- నేడు గద్దెపైకి రానున్న సారలమ్మ

కోనరావుపేట/ ముస్తాబాద్/ సిరిసిల్ల రూరల్/ వీర్నపల్లి, ఫిబ్రవరి 20: వనదేవతల (సమ్మక్క-సారలమ్మ) జాతర బుధవారం నుంచే ప్రారంభంకానున్నది. ఇప్పటికే ఆలయ కమిటీ సభ్యులు జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గద్దెలకు రంగులు వేయగా, భక్తులకు మౌలిక వసతులు కల్పించారు. కోనరావుపేట మండలం శివంగాళపల్లిలో సమక్క-సారక్క జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం వనం నుంచి సారలమ్మ, 22న సమ్మక్క గద్దెకు వస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదే రోజు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. 23న బోనాల పండుగ, 24న వనదేవతల వనప్రవేశంతో జాతర ముగియనున్నది. భక్తులు పెద్ద సం ఖ్యలో తరలి వచ్చి అమ్మవార్ల సేవలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

- ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం నుంచి ఆదివారం వరకు వనదేవతల జాతరను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం హోమం, ఒగ్గు కథ, గురువారం చెట్టు, కలశం తీసుకురావడం, శుక్రవారం బోనాలు, శనివారం సమ్మక్క-సారలమ్మ, జంపన్న గద్దెల వస్తారని నిర్వాహకులు తెలిపారు.
- వీర్నపల్లి మండలంలోని శాంతినగర్ వనదేవతల జాతరకు సిద్ధమైంది. సమ్మక్క-సారలమ్మ గద్దెలను సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. నేడు సారలమ్మ, 22న సమ్మక్క గద్దెకు చేరుకుంటారు. 23న భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించనున్నారు. 24న అమ్మవార్లు వనప్రవేశం చేస్తారు. జాతరకు నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అదే విధంగా బాబాయి చెరువుతండాలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సమ్మక్క-సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు.
- తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులో తొలిసారిగా సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మండెపల్లి నుంచి కేసీఆర్ నగర్ రోడ్డును ఆనుకొని సమ్మక్క-సారలమ్మ గద్దెలను ఏర్పాటు చేశారు. ఈ నెల 21 నుంచి 24 వరకు జాతర మహోత్సవం వైభవంగా సాగనున్నది. సిరిసిల్ల నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండగా, బస్సులు, ఆటోల ద్వారా చేరుకోవచ్చు. అలాగే ఓబులాపూర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవం జరుగనున్నది. భక్తులకు వసతులు ఏర్పాటు చేసినట్లు జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ వంగ తిరుపతిరెడ్డి తెలిపారు.

కోనరావుపేట: శివంగాళపల్లిలో సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పూర్తయిన ఏర్పాట్లు

సిరిసిల్ల రూరల్: మండెపల్లి శివారులో వేడుకలకు ముస్తాబైన అమ్మవార్ల గద్దెలు

రాజన్న హుండీ ఆదాయం కోటీ77లక్షలు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 20: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి హుండీ ఆదాయం కోటీ77 లక్షల74,752 సమకూరినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు. మంగళవారం రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించిన హుండీ లెక్కింపులో 283.1గ్రాముల బంగారం, 11.3కిలోల వెండి సమకూరిందని, ఈ ఆదాయం కేవలం 13 రోజులది మాత్రమేనని వారు వెల్లడించారు. ఇక్కడ ఏఈవోలు, పర్యవేక్షకులు, ఆలయ ఇన్‌స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

బద్దిపోచమ్మకు ఘనంగా బోనాలు

బద్ది పోచమ్మ ఆలయం వద్ద నెత్తిన బోనంతో క్యూలో నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 20: వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మకు మంగళవారం భక్తులు బోనాలు ఘనంగా సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. క్యూలో నిలబడి భక్తిశ్రద్ధలతో పోచమ్మకు బోనం సమర్పించారు. ఆలయంలో పట్నాలు వేసి, కల్లుపోసి, సారె పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అనుబంధ దేవాలయాల పర్యవేక్షకుడు గుండి హరిహరనాథ్ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ, సిబ్బంది పరిస్థితిని సమీక్షించి, ఏర్పాట్లు చేశారు.

కాలినడకన వచ్చి.. రాజన్నకు మొక్కులు

కాలినడకన వేములవాడ రాజన్న ఆలయానికి వెళ్తున్న మహిళలు

చందుర్తి, ఫిబ్రవరి 20: తమ ఇలవెల్పు వేములవాడ రాజన్న క్షేత్రానికి మహిళలు కాలిబాట పట్టారు. రెండేండ్లకోసారి వచ్చే సమ్మక్క-సారలమ్మ జాతరకు ముందు కాలినడకన వేములవాడకు వచ్చి రాజన్నను దర్శించుకోవడం పరిపాటి. ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లాతోపాటు, కథలాపూర్, మేడిపల్లి, కోరుట్ల, భీమారం మండలాలకు చెందిన భక్తులు పాదరక్షలు లేకుండా ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. సల్లంగా సూడు రాజన్న.. అంటూ వేడుకుంటున్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రావు దంపతులు

బోయినపల్లి, ఫిబ్రవరి 20: కోరెంలో వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని ముస్తాబు చేయగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు-వీణ దంపతులు, ప్రముఖ వైద్యులు చెన్నాడి రవీందర్‌రావు, జగన్‌మోహన్‌రావు ప్రత్యేక పూజలు చేశారు.

రామన్న కృషితోనే గల్ఫ్ బాధితులకు విముక్తి

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వై నేత చిరంజీవి, నాయకులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 20: దుబాయ్‌లో జైలు జీవితం గడుపుతున్న జిల్లా వాసులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్విరామ కృషితోనే విముక్తి కలిగిందని బీఆర్ఎస్‌వై జిల్లా నేత సిలువేరి చిరంజీవి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబాయ్‌లో హత్య కేసులో ఇరుక్కుని జైలు శిక్ష అనుభవిస్తున్న ఐదుగురికి కేటీఆర్17ఏండ్ల పాటు చేసిన ప్రత్యేక కృషితో దుబాయ్ కోర్టు క్షమాభిక్ష ప్రసాదిం చడం సంతోషకరమనారు. కేటీఆర్ కృషితో బాధి త కుటుంబాల్లో ఆనందం నెలకొందన్నారు. క్షమాభిక్ష కోసం రూ.15లక్షల పరిహారంతోపాటు ఇతర ఖర్చులు కోసం రూ.30లక్షల వరకు వెచ్చించారన్నారు. బాధితుల విడుదలకు కృషి చేసిన కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఏఎంసీ మాజీ డైరెక్టర్ దాసరి ఆనందం, నల్లగొండ ప్రవీణ్‌గౌడ్, శ్రావణ్, మల్లయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

'పాలిటెక్నిక్' కోర్సులో ప్రవేశం పొందండి

కళాశాలలోని కోర్సుల గురించి అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

చందుర్తి, ఫిబ్రవరి20: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలు పొందాలని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్ సెకండియర్‌లో ప్రవేశం పొందవచ్చన్నారు. పాలిటెక్నిక్‌లో ప్రవేశాల కోసం పదో తరగతి చదివే విద్యార్థులు ఈ నెల 15నుంచి 24లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్, వసతి సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ అధ్యాపకులు శ్రీనివాస రెడ్డి, దశరథం, రాజేందర్, హెచ్ఎం శంకర్, కల్పన, తదితరులు ఉన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవం

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యాధికారి జీహెచ్ మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి, భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన సాం స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇక్కడ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, అధ్యాపకులు కుమారస్వామి, మల్లారెడ్డి, లక్ష్మణ్, యాదగిరి, శంకరయ్య, రాజు, ప్రభాకర్, జీవన్, బాబు, శ్రీనివాస్, దేవరాజు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, KUDIKALA RAMA DEVI, R/o. 12-281/2/B, Kakatiya Cly., Huzurabad, Karimnagar, TS. Changed My Name as MANCHIKATLA RAMADEVI, W/o. Manchikatla Bhasker.
NT-311773

★I, PEECHU SRINIVAS, S/o. Peechu Parthap Reddy, R/o. 2-19, Reddy Wada Galipalli, Ellanthakunta, Rajanna Dist., Sircilla, TS. Changed My Name as PEESU SRINIVAS REDDY, S/o. Peesu Parthap Reddy.
NT-311773

★I, BOMMIDI RAJAM, S/o. Bommidi Pedda Rajaiah, R/o. 4-66, Ramalachakkapeta, Metpally, Jagityal, TS. Changed My Name as BOMMIDI RAJAIAH.
NT-311773

★I, MUTHYALA NAVYA, W/o. Muthyala Bhanuchandar, R/o. 2-80, Malkapur, Boinpalli, Rajanna Sircilla, TS. Changed My Name as MUTYALA NAVYA, W/o. Mutyala Banuchender.
NT-311773

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వేములవాడ: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

వేములవాడ/కోనరావుపేట/ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు జూలపెల్లి కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో టాలెంట్ టెస్టుకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కంకణాల సాగర్, ఉపాధ్యాయుడు కొండల్‌రెడ్డి, నాయకుడు కిరణ్, తదితరులు ఉన్నారు.

- వేములవాడ, పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఇక్కడ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, నాయకులు ఉన్నారు.
- ఇల్లంతకుంట మండల కేంద్రంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన టాలెంట్ టెస్టు ప్రశ్నాపత్రాన్ని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఇక్కడ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్, మండలాధ్యక్షుడు పెండెల ఆదిత్య, అమర్, సన్ని ఉన్నారు.

కళాశాలలో వైద్య శిబిరం

వేములవాడ, ఫిబ్రవరి 20: వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం సభ్యులు విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు పావని మాట్లాడుతూ, ముక్త్‌భారత్‌లో భాగంగా విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, పోషక లోపాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి తీసుకోవాల్సిన ఆహారం, వైద్య సలహాలు అందించి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు పంపించామన్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్, వైద్యులు లహరిక, ఎన్ఎస్ఎస్ పీవో అంజయ్య, ఫార్మసిస్ట్ గౌస్, ఏఎన్ఎం సౌజన్య ఉన్నారు.

'మత్తు'ను వదిలిద్దాం..

అసోసియేషన్ నేతలతో కలిసి పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐ కరుణాకర్

వేములవాడ, ఫిబ్రవరి 20: మత్తు పదార్థాలకు బానిసగా మారిన వారికి తగిన వైద్యం అందిద్దామని వేములవాడ పట్టణ సీఐ కరుణాకర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆయన వేములవాడ మెడికల్ అసోసియేషన్ నాయకులతో కలిసి ఆవిష్కరించి, మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బాని సై, కుటుంబాలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి తగిన చికిత్స అందించి కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసైన వారు ఉంటే ఈ నంబర్‌కు (87126 56411) కాల్ చేసి సమాచారం ఇస్తే, వారిని మత్తుకు దూరం చేసేలా తమవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మెడికల్ యజమానుల సంఘం కోశాధికారి రైకన్నపేట శ్రీనివాస్, సరిపెల్లి మల్లేశం, బొడ్ల అజయ్ బాబు, చీకటి మల్ల శ్రీనివాస్, సామ వీర రమణయ్య, గూడూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు..

కోనరావుపేట, ఫిబ్రవరి20: గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఇప్పటికే కొండాపూర్ గ్రామస్తులు ఏకమై వీధివీధిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, ఇప్పుడు సుద్దాలలో అన్ని కుల సంఘాల నాయకులు ఏకతాటిపైకి వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాలు అందించారు. రూ.2లక్షలు ఇప్పటికే జమకాగా, వాటితో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామం నిఘా నీడలో ఉండేలా కృషి చేస్తున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను ఎస్ఐ ఆంజనేయులు అభినందించారు.

సేవాలాల్ ఉత్సవాల్లో పాల్గొన్న విప్

అజ్మీరాతండాలో పూజలు చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట, ఫిబ్రవరి 20: అజ్మీరాతండాలో జై సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, సేవాలాల్ ఆలయం వద్ద పూజలు చేశారు. అనంతరం నిమ్మపల్లిలో చిలుక వరుణ్ అనే బాలుడు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఏగ్లాస్‌పూర్, కోనరావుపేట గ్రామాల్లో పర్యటించారు. ఇక్కడ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాషా, నాయకులు, తదితరులు ఉన్నారు.

సారంపల్లిలో మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 20: తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ప్రారంభమైంది. రామ్మోహన్ టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. క్రీడలతోనూ భవిష్యత్ ఉంటుందని, విజేతలకు బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కొయ్యడ రమేశ్, అబూబకర్, యూత్ నాయకులు, క్రీడాకారులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే

ఫేర్‌వెల్ డేలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

రుద్రంగి/గంభీరావుపేట/కోనరావుపేట, ఫిబ్రవరి 20: రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫేర్‌వేల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రిన్సిపాల్ పులి గంగయ్య సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

- గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గతేడాది ఆయా తరగతుల్లో విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత, అందిస్తున్న నాణ్యమైన విద్యాబోధన, కంప్యూటర్, డిజిటల్ తరగతి గదులు తదితర అంశాలపై ప్రిన్సిపాల్ బొంది రమేశ్ వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.
- కోనరావుపేట మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో క్రీడా, సాంస్కృతిక దినోత్సవంతోపాటు కళాశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ ఎస్ఐ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ భూమేశ్ ఉన్నారు.

పోచమ్మ ఆలయానికి విరాళం

కోనరావుపేట, ఫిబ్రవరి 20: మల్కపేటలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయానికి మాజీ సర్పంచ్ ఆరె లతామహేందర్ రూ.50116 విరాళం అందజేశారు. అలాగే ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బుధవారం విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్ ఉన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20: స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో అందించే మగ్గం శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ ఏజీఎం మనోహర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని డేకేర్ సెంటర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. మహిళల హక్కులు, సాధికారత, సమస్యలు వస్తే ఎదుర్కొనే విధానంపై డీహబ్ కోఆర్డినేటర్ రోజా వివరించారు. ఇక్కడ ఎంపీడీవో సత్తయ్య, స్పందన సంస్థ ప్రతినిధి శోభారాణి, నిర్వాహకురాలు మమత, ఎంపీటీసీ నాగరాణి ఉన్నారు.

అన్ని పార్టీల నాయకులకు అవగాహన

కలెక్టరేట్, ఫిబ్రవరి 20: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వినియోగించే వస్తువులు, పరికరాలపై కలెక్టరేట్‌లో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించామని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారంలో భాగంగా వినియోగించే వస్తువులు, పరికరాల ధరలపై అవగాహన కల్పించి, కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్దేశించిన ధరల పట్టికను నాయకులకు అందించామని తెలిపారు.

పంటల సాగుపై అవగాహన

రుద్రంగి, ఫిబ్రవరి 20: గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల-పొలాస విద్యార్థులు మంగళవారం మానాలలో పర్యటించారు. గ్రామ స్థితి గతులు, పంటలు, వ్యవసాయ కాలచక్రం, సమస్యలపై మానాలలోని రైతు వేదికలో చిత్రాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. ఇక్కడ ఏఈవో విజయ్, హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

వృద్ధుడి అదృశ్యం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20: మండల కేంద్రానికి చెందిన నేవూరి చంద్రారెడ్డి(60) కొద్ది రోజుల క్రితం మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో ఈ నెల 19న ఇంట్లో నుంచి వెళ్లి తిరిగిరాలేదు. బంధువుల ఇండ్